క్లుప్తంగా

ఆలయాల్లో ప్రత్యేక పూజలు


భక్తులకు హారతిస్తున్న అర్చకులు

ఉయ్యాలవాడ : మండలంలోని ఆర్.జంబుల దిన్నె, ఉయ్యాలవాడ, ఇంజేడు, సుద్దమల్ల గ్రామాల్లో వెలిసిన ఆలయాల్లో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అభయాంజ నేయస్వామి, శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరస్వామి, శ్రీ లక్ష్మి నరసింహ కంబగిరిస్వామికి అభిషేకాలు, కుంకుమార్చన, ఆకుపూజలతో పాటు ప్రత్యేక పూజలు చేసి భక్తులు మొక్కుబడులు చెల్లిం చుకున్నారు. అర్చకులు లక్ష్మణస్వామి, భాస్క రశర్మ, అనంతయ్య, కమలేష్‌శర్మలు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

దస్తగిరిరెడ్డికి ఈటీ టెక్స్ పురస్కారం


అవార్డును అందుకుంటున్న దస్తగిరిరెడ్డి

నంద్యాల(న్యూటౌన్): ప్రతిష్టాత్మకమైన ఈటీ టెక్స్ పురస్కారాన్ని నంద్యాల పట్టణానికి చెం దిన గురురాజ విద్యాసంస్థల అధినేత డాక్టర్ దస్తగిరిరెడ్డికి అందజేశారని పాఠశాల డైరెక్టర్లు షేక్షావలిరెడ్డి, మౌలాలిరెడ్డి తెలిపారు. శని వారం పాఠశాలలో అభినందన సభ ఏర్పాటు చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని హైటెక్ సిటీలో బ్రెయిన్ ఫీడ్ మ్యాగజైన్ ఆధ్వర్యంలో స్టేట్ సిలబస్‌లో అన్ని రంగాల్లో విద్యార్థులను విజ్ఞులుగా తీర్చిదిద్దుతున్న పాఠశాలలకు ఈటీ టెక్స్ పురస్కారాలు అందజేశారన్నారు. మ్యాగజైన్ చీఫ్ ఎడిటర్ బ్రహ్మం కులకర్ణి, ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి నుంచి అవార్డు అం దుకున్నట్లు చెప్పారు.

సోషల్ ఆడిట్ ప్రారంభం


సమావేశాన్ని నిర్వహిస్తున్న ఏపీఓ నిర్మల

చాగలమర్రి: మండలంలో ఈ ఏడాది ఎంజీఎన్ ఆర్ఈజీఎస్ నిధులతో చేపట్టిన పనులపై గ్రామ స్థాయిలో శనివారం 18వ సోషల్ ఆడిట్ ఏపీఓ నిర్మల ఆధ్వర్యంలో ప్రారంభమయ్యింది. స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో ఎస్ఆర్‌పీ, డీఆర్‌పీ, ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ రాజ్ సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించారు. ఏపీఓ మాట్లా డుతూ మండలంలోని ఆయా గ్రామాల్లో ఎంజీ ఎన్ఆర్‌జీఎస్ నిధులతో చేపట్టిన సీసీరోడ్లు, డ్రైనేజీ పనులు, ఉపాధి హామీ కూలీలు చేసిన పనికి వెచ్చించిన నిధులపై ప్రభుత్వం ఆడిట్‌ను ప్రతి ఏడాది నిర్వహిస్తుందని చెప్పారు. కార్యక్ర మంలో ఏఈ కొండారెడ్డి, ఎస్ఆర్‌పీ మురాద్ తదితరులు పాల్గొన్నారు.

20న దూదేకుల జనగర్జన

నంద్యాల(వ్యవసాయం): ఈనెల 20,21 తేదీల్లో విశాఖపట్నంలో దూదేకుల జనగర్జన సభ నిర్వహిస్తామని రాష్ట్ర దూదేకుల సంఘం గౌరవాధ్యక్షుడు డాక్టర్ బాబన్, జిల్లా ప్రధాన అధ్యక్షుడు దస్తగిరి తెలిపారు. శనివారం కార్యక్రమానికి మంత్రి ఫరూక్‌ను ఆహ్వానిం చారు. అనంతరం మహాసభకు సంబంధించిన బ్యానర్లను విడుదల చేశారు.దస్తగిరి, హుసే నప్ప, ఆదాంసాహెబ్, సోమశేఖర్, దస్తగిరి పాల్గొన్నారు.

దివ్యాంగులను సమానంగా చూడాలి

నంద్యాల(న్యూటౌన్): దివ్యాంగులను సమా జంలో సమానంగా చూడాలని రామకృష్ణారెడ్డి, సెవెన్ హిల్స్ ఆసుపత్రి ఎండీ మారుతికుమార్, డాక్టర్ బాబన్ అన్నారు. శనివారం పట్టణం లోని వివేకానంద ఆడిటోరియంలో దివ్యాం గుల వారోత్సవాలను డిజేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. నిరుపేద దివ్యాంగుల కుటుంబాలకు కుట్టుమి షన్, చంక కర్రలు అందించారు. అనంతరం 200మందికి దుప్పట్లు, చీరలు పంపిణీ చేశారు. రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ దస్తగిరి, స్వాతి, వహిదా, రాహేలమ్మ, నిర్వాహకులు నారాయణ, సంఘం అధ్యక్షుడు మస్తాన్‌వలి పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు ఇవ్వాలి

నంద్యాల(న్యూటౌన్): నంద్యాల మెడికల్ కళా శాల, ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న శాని టేషన్ కార్మికులకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలని సీఐటీయూ నాయకులు కోరారు. శనివారం ఏపీ శానిటేషన్ వర్కర్స్ యూని యన్ జిల్లా నాయకులు ప్రసాద్, జ్యోతి వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఆనందరావుకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాలవెంకట్ మాట్లాడుతూ శాని టేషన్ కార్మికులకు కనీసం రూ.26వేలు ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెం టనే విడుదల చేయాలని, మౌలిక సదుపా యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

నల్లమల ఘాట్‌లో తప్పిన ప్రమాదం

మహానంది: నంద్యాల–గిద్దలూరు నల్లమల ఘాట్‌రోడ్డులో ప్రమాదం తప్పింది. శనివారం నంద్యాల నుంచి గిద్దలూరు వైపు వెళ్తున్న అనం తపురం జిల్లాకు చెందిన వేణు, కుటుంబ సభ్యుల కారు చింతమాను మలుపు వద్ద అదుపు తప్పి కొండ చరియను ఢీకొంది. ఎదు రుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి ప్రమాదం జరిగినట్లు సమాచారం.

ధరలు పెరిగిపోయె..
పౌష్టికాహారం దూరమాయె!

- ఆకాశన్నంటుతున్న నిత్యావసర సరుకుల ధరలు
- కొండెక్కిన కోడిగుడ్డు రేటు
- రోజుకో రేటు పలుకుతున్న కూరగాయలు
- పౌష్టికాహారానికి దూరమవుతున్న జనం
- పట్టించుకోని ప్రభుత్వం


కోడిగుడ్లు


కూరగాయలు


పప్పుదినుసులు

గోస్పాడు: నిత్యావసర సరుకులు..కూరగా యలు..చికెన్..గుడ్లు.. ఇలా ఏ ఆహార వస్తువులు కొనాలన్నా పెరిగిన ధరలకు వినియోగదారుల జేబులు ఖాళీ అవుతున్నాయి. వేతనాలు పెరగక పోయినా నేటి రేటు రేపు ఉండటం లేదు. దీంతో అరకొరగా కొంటున్నారు. నిత్యం వినియోగించే బియ్యం, పప్పుదినుసులు, నూనె, కారం తదితర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. మార్కెట్‌లో వడ్ల ధర పడిపోయినప్పటికీ బియ్యం ధర తగ్గడం లేదేమని వినియోగదారులు ప్రశ్నిస్తున్నా జవాబు కరువైంది.

ఇక ఉల్లి, వెల్లుల్లి వైపు చూడటానికి కూడా జంకే పరిస్థితి. ఎన్నడూ లేనట్లు వెల్లుల్లి కిలో రూ.400 పైగానే పలుకుతోంది. దీంతో జనం తిరగమాత పెట్టుకోవడం మానేశారు. ఇక కొన్ని నెలల క్రితం రూ.230 నుంచి రూ.240 వరకు పెరిగిన చికెన్ అంతకు మించి తగ్గనంటోంది. గుడ్డుతోనే ముద్ద తిందామంటే రోజుకు పది పైసలు, పదిహేను పైసల ప్రకారం పెరిగి చివరకు రూ.8 అమ్ముతున్నారు. హోల్‌సేల్‌గా రూ.700 చెబుతుండటంతో వాటిని కూడా వాడకం తగ్గించేశారు. ఇక కూరగాయల ధరలు కూడా మంటపుట్టిస్తున్నాయి. దీంతో ఐదు వం దలు తీసుకెళ్లినా సంచి నిండని పరిస్థితి.

గుడ్ల ధరలు పరుగులు..

బహిరంగ మార్కెట్‌లో ధరలు ఒకలా ఉంటే మారుమూల గ్రామాల్లో కోడి గుడ్ల ధరలు కొంత అధికంగా ఉంటాయి. ఏరోజు ఎలా ఉంటాయో అర్థంకాని పరిస్థితి నెలకొంది. నెలరోజుల క్రితం 30 గుడ్ల ధర రూ.140 నుంచి రూ.150 వరకు ఉన్నాయి. నెమ్మది నెమ్మదిగా ధర పెరుగుతూ ప్రస్తుతం వంద గుడ్ల ధర రూ.700 చేరింది. ఇక్కడికి హైదరాబాద్, మహబూబ్‌నగర్ నుంచి దిగుమతి చేసుకుంటున్నారు. మరింత పెరిగే అవ కాశముందని పౌల్ట్రీ వ్యాపారులు పేర్కొంటున్నారు.

అందని పౌష్టికాహారం..

అన్ని రకాల వస్తువుల ధరలు మండుతుండటం తో సామాన్యులు కొనుగోళ్లకు వెనకాడుతున్నారు. గతంలోలా వ్యాపారాలు లేవని వ్యాపారులు పేర్కొంటున్నారు. వేతనాలు పెరగకపోయినా ధరలు హెచ్చు స్థాయిలో ఉండటంతో కొనుగోలు స్థాయి పడిపోయింది. దీంతో సామాన్యులు పౌష్టి కాహారం తినలేకపోతున్నారు. కూరగాయలు ఏవి కొనాలన్నా రూ. 40 మొదలుకొని వంద రూపా యల వరకు పలుకుతున్నాయి. కందిపప్పు కిలో రూ. 180 నుంచి రూ. 190, శనగపప్పు రూ.95 నుంచి రూ.వంద, నూనె రకాన్ని బట్టి రూ. 135 నుంచి రూ.165 వరకు ఉండగా.. ఉల్లి కిలో రూ. 60 నుంచి రూ. 70, వెల్లుల్లి కిలో రూ. 420 నుం చి రూ. 450 వరకు ధరలు ఉన్నాయి.

ఏమి కొనాలన్నా ఇబ్బందిగా ఉంది



ప్రస్తుతం అన్ని రకాల వస్తువులు ధరలు మండిపో తున్నాయి. ఆకుకూరలు, కూరగాయల నుంచి వంట సరుకులు కూడా ధరలు ఎక్కువగా ఉంటుండడంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాం. కూర గాయలు కూడా కొని తినే పరిస్థితి లేదు. గుడ్డు ధర రూ.8 ఉంది. ధరలు తగ్గించి మాలాంటి పేద వారికి ఇబ్బందులు లేకుండా చూడాలి. ప్రతి రోజు అధిక సొమ్ము ఖర్చు చేయడానికి మా వద్ద అంత శక్తి లేదు. – రాములమ్మ, చాబోలు

పెరిగిన ధరలతో వ్యాపారం కష్టంగా మారింది



పెరిగిన ధరలతో వ్యాపారం నష్టపోవాల్సి వస్తుంది. మార్కెట్లో ఉల్లి, వెల్లుల్లితో పాటు వంట నూనెలు, పప్పు ధాన్యాలు వంటి ఇతర నిత్యావసర వస్తువుల ధరలన్నీ గతంలో ఎన్నడూ లేనంతగా పెరిగాయి. వినియోగదారుల కొనుగోలు స్థాయి పూర్తిగా పడిపోయింది. అత్యావసరమైతేనే కొంటున్నారు.
– సుబ్బారావు, హోటల్ నిర్వాహకుడు, గోస్పాడు

అయ్యప్పస్వామి విళక్కి దీపోత్సవం ప్రారంభం


కలశ పూజతో ప్రారంభమైన అయ్యప్పస్వామి విళక్కి దీపం మహోత్సవం

నంద్యాల(వ్యవసాయం): పట్టణంలోని గుడిపాటి గడ్డలో వెలసిన అయ్యప్పస్వామి దేవాలయం 45వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం స్వామి అయ్యప్ప మండల విళక్కి దీపోత్సవం శని వారం సాయంత్రం అంకురార్పణతో ప్రారంభమైం ది. మొదటగా గోవుకు శాస్త్రోక్తంగా పూజలు నిర్వ హించి గంగపూజ, గణపతి, స్వస్తి పుణ్యాహవావచ నం, అంకుకురార్పణ, ధ్వజారోహణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అయ్యప్ప సేవా సమాజ్ సభ్యులు మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్, భవిరిశెట్టి శ్రీకాంత్ మాట్లాడుతూ 8వ తేదీ ఆదివారం అగ్నిప్రతిష్ట, లక్ష్మీగణపతి, సుబ్రహ్మణ్యే శ్వరస్వామి, అయ్యప్ప నవగ్రహ చండీ హోమాలు ప్రారంభమవుతాయని చెప్పారు. సాయంత్రం ఆయుధ పూజ, జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం ఉం టుందన్నారు. సోమవారం కన్యస్వాములతో ఉదయం సింగారిమేళ వాయిద్యాలతో కలశ యాత్ర, అనంతరం స్వామి వారికి విశేష తిరుమం జన సేవ, ప్రత్యేక అభిషేకాలు చేపడతామని తెలి పారు. సాయంత్రం పాలకొంభుతో ఉత్సవ విగ్రహా లను కేరళ సింగారి మేళం, తేటతుళ్లిళ్లతో దీపాలంక రణలతో స్వామి గ్రామోత్సవం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

లోక్ అదాలత్‌లో సమస్యలకు సత్వర పరిష్కారం


న్యాయవాదులతో సమావేశమైన జడ్జీలు

డోన్ టౌన్: లోక్ అదాలత్‌లో అధిక సంఖ్యలో కేసుల పరిష్కారానికి న్యాయవాదులు కృషి చేయాలని సీనియర్ సివిల్ జడ్జి తంగమణి, కర్నూలు ఫోర్త్ కోర్ట్ (ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్) అడిషనల్ జూని యర్ సివిల్ జడ్జి సరోజమ్మ అన్నారు. ఈ నెల 14వ తేదీ జరిగే మెగా జాతీయ లోక్ అదాలత్‌పై శని వారం స్థానిక కోర్టులో న్యాయవాదులతో సమా వేశం నిర్వహించారు. లోక్ అదాలత్‌లో సమస్యలకు సత్వర పరిష్కారం లభిస్తుందని.. కక్షిదారులతో సంప్రదించి రాజీకి అవకాశం ఉన్న కేసులను పరిష్క రించుకోవాలని సూచించారు. డోన్ బార్ కౌన్సిల్ అధ్యక్షుడు వేణుగోపాల్‌గౌడ్, సీనియర్ న్యాయవా దులు నాగభూషణరెడ్డి, నరసింహులు, గోపాల్‌రెడ్డి, ధనుంజయరెడ్డి, రాగులరాముడు, కుమారి, యోగానందరెడ్డి, నాగరాజు, మద్దయ్య, హరి, రవికుమార్ పాల్గొన్నారు.

ఉద్యాన పంటలకు బీమా చెల్లించాలి

కోవెలకుంట్ల: 2024–25 రబీ సీజన్‌లో సాగు చేసిన ఉద్యానవన పంటలకు రైతులు బీమా ప్రీమియం చెల్లించాలని ఉద్యానవన శాఖ అధికారిణి ధరణి సూచించారు. మామిడి తోటలకు వాతావరణ ఆధారిత బీమా వర్తింపునకు ఎకరా రూ. 2,250 ప్రీమియం చెల్లించాల్సి ఉందన్నారు. ప్రకృతి వైప రీత్యాలతో పంటనష్టం సంభవిస్తే ఎకరాకు రూ. 45వేలు నష్టపరిహారం వర్తిస్తుందన్నారు. అలాగే ఉల్లి పంటకు ప్రధాన మంత్రి ఫసల్‌బీమా యోజన పథకం ద్వారా ఎకరాకు రూ. 225 ప్రీమియం చెల్లిస్తే రూ. 1,12,500 బీమా వర్తిస్తుందని సూచిం చారు. ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకుని బ్యాంకులు, కామన్ సర్వీస్‌సెంటర్లు, మీసేవా, బీమా కంపెనీ నియమించిన ప్రతినిధుల వద్ద ఈ నెల 15వ తేదీలోపు ప్రీమియం చెల్లించాలని పేర్కొన్నారు.

అర సెంటు కూడా వదలరు!


పెద్దమ్మగుడి స్థలంలో ఇంటి నిర్మాణం చేపట్టిన దృశ్యం

- చాపిరేవుల గ్రామ టీడీపీ నేత బరితెగింపు
- ఫోర్జరీ సంతకంతో స్థల ఆక్రమణ
- దొంగ డాక్యుమెంట్లతో రిజిస్ట్రేషన్

నంద్యాల(అర్బన్): ఒకప్పుడు స్థలాల ఆక్రమణ పట్టణాలకే పరిమితమైంది. అయితే టీడీపీ నాయకులు ఆ సంస్కృతిని పల్లెలకూ విస్తరింపజే శారు. మండలంలోని చాపిరేవుల గ్రామంలో పెద్దమ్మ ఆలయ స్థలాన్ని ఆక్రమించి ఇల్లు నిర్మిం చుకున్నాడు ఓ టీడీపీ నాయకుడు. ఆక్రమణపై గ్రామస్తులు అధికారులకు ఫిర్యాదు చేసినా చూసీ చూడనట్లు వ్యవహరించడంతో ఆక్రమణకు వత్తాసు పలికినట్లయ్యింది.

నకిలీ పత్రాలు సృష్టించి..

పెద్దమ్మ అమ్మవారికి ఐదేళ్లకోసారి దేవర నిర్వహిం చడం ఆనవాయితీ. ఉత్సవాల సమయంలో అమ్మవారికి నైవేద్యం వండేందుకు సర్వే నంబర్ 114లో అరసెంటు స్థలాన్ని వినియోగించేవారు. అయితే ఆ స్థలంపై గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడి కన్ను పడింది. ఆ స్థలానికి నకిలీ పత్రాలు సృష్టించి రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు నాగే శ్వరరెడ్డి, గ్రామ పెద్దలు తెలిపారు. రెండో వార్డులోని స్థలానికి సంబంధించిన పన్ను రసీదుతో నకిలీ పత్రాలు పుట్టించుకోవడమే కాకుండా పం చాయతీ కార్యదర్శి సంతకాన్ని ఫోర్జరీ చేసి పం చాయతీ తీర్మానం కాపీలను తయారు చేసుకొని 5వ వార్డులోని స్థలానికి రిజిస్ట్రేషన్ పత్రాలు పొందాడు. వీఆర్‌ఓ, పంచాయతీ కార్యదర్శులు చూసీచూ డనట్లు వ్యవహరించడంతో నంద్యాల సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం నుంచి రిజిస్ట్రేషన్ పత్రాలను సైతం పొందాడు. అలాగే..కాలనీకి వెళ్లే రహదారిలోని సీసీ రోడ్డులో మెట్ల ఏర్పాటుతో పాటు బాత్‌రూములను నిర్మించుకోవడంతో రహదారి కుంచించుకుపోయి రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నామని స్థాని కులు పేర్కొంటున్నారు.

ఆక్రమణపై ఫిర్యాదులు..

పెద్దమ్మ గుడి స్థలంలో ఇంటి నిర్మాణం, సీసీ రోడ్డు స్థల ఆక్రమణపై స్థానికులు పీజీఆర్ఎస్‌లో పలు మార్లు ఫిర్యాదు చేశారు. అదే విధంగా పంచాయతీ కార్యదర్శి, రెవెన్యూ అధికారులకు సంబంధిత ఆక్ర మణ దారుడిపై చర్యలు తీసుకోవాలంటూ ఫిర్యాదులు వెల్లువెత్తాయి. అయినా చర్యలు శూన్యం.

తల్లిదండ్రులు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి


ప్రోగ్రెస్ కార్డులను అందజేస్తున్న జేసీ విష్ణుచరణ్,


చాగలమర్రి బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థుల తల్లి దండ్రులతో కలిసి సహపంక్తి భోజనం చేస్తున్న ఉపాధ్యాయులు

గోస్పాడు: విద్యార్థులపై ఉపాధ్యాయులే కాకుండా తల్లిదండ్రులు కూడా ప్రత్యేక శ్రద్ధ చూపాలని జాయిం ట్ కలెక్టర్ విష్ణుచరణ్ అన్నారు. మండలంలోని దీబ గుంట్ల హైస్కూల్‌లో శనివారం నిర్వహించిన తల్లిదం డ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాన్ని పరిశీ లించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్ష ణతో బాగా చదివి భవిష్యత్‌లో ఉన్నతస్థానాలను అధి రోహించాలన్నారు. అనంతరం విద్యార్థుల తల్లిదం డ్రులకు ప్రోగ్రెస్ కార్డులను అందజేశారు. వైస్ ఎంపీపీ జనార్ధన్‌రెడ్డి, డాక్టర్ గోవిందరెడ్డి, హెచ్‌ఎం నాగలక్ష్మి, ఎస్ఐ వెంకటప్రసాద్, ఎస్ఎంసీ చైర్మన్ వెంకటసు బ్బయ్య పాల్గొన్నారు.

నంద్యాల(అర్బన్): పిల్లల బంగారు భవిష్యత్ కోసం బడి వైపు ఒక అడుగు కార్యక్రమంలో భాగం గా మండలంలోని గ్రామాల్లోని పాఠశాలల్లో శని వారం నిర్వహించిన తల్లిదండ్రుల–ఉపాధ్యాయుల సమావేశాలు ఘనంగా నిర్వహించారు. చాబోలు జెడ్పీహెచ్ఎస్ ఆవరణలో హెచ్‌ఎం వెంక టరమణమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశం లో ఎంపీడీఓ సుగుణశ్రీ, డీఎస్ఓ వెంకటరాముడు, డీఎస్‌డీటీ ప్రసాదరావు, పాఠశాల స్థల దాత శివలిం గం, అయ్యలూరులో జరిగిన కార్యక్రమంలో అబ్జ ర్వర్ మురళీకృష్ణనాయక్ పాల్గొన్నారు.

పిల్లల పట్ల తల్లిదండ్రులు శ్రద్ధ తీసుకోవాలి

చాగలమర్రి: పిల్లల చదువులు, వారి నడవడిక పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, వారిని క్రమశిక్షణలో పెట్టి, వారి భవిష్యత్తును తీర్చి దిద్దడం తల్లిదండ్రులు బాధ్యతగా తీసుకోవాలని చాగలమర్రి ఎంపీపీ వీరభద్రుడు సూచించారు. ఆయన శని వారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం ఐడీకే శాస్త్రి అధ్యక్షతన ఏర్పాటు చేసిన మెగా పేరెం ట్స్ మీటింగ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజర య్యారు. మండలంలో 47 పాఠశాలల్లో నిర్వహి స్తున్న మెగా పీటీసీ కార్యక్రమాలను ఎంఈఓలు అను రాధ, న్యామతుల్లాలు పర్యవేక్షించారు. కార్యక్రమం లో వైఎస్సార్‌సీపీ మండల ఉపాధ్యక్షుడు శ్రీని వాసులు, పీడీ దాదాపీర్, పీఈటీలు భారతి, ఇన్‌చార్జ్ హెచ్‌ఎం రామలక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

- స్థానిక కస్తూర్బాగాంధీ విద్యాలయంలో ఎస్ఓ సునిత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉపాధ్యా యులు –తల్లిదండ్రుల ఆత్మీయ కలయిక కార్యక్ర మానికి ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆమె సహపంక్తి భోజన కార్యక్రమంలో పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

దొర్నిపాడు: విద్యార్థి జీవితం చాలా అందమైనదని, విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉం డాలని ఎస్ఐ వెంకటేష్ సూచించారు. తల్లిదం డ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం అన్ని స్కూళ్లలో నిర్వహించారు. ఆయా సమావేశాల్లో ఎస్ఐ విద్యార్థులకు మత్తు పదార్థాల వల్ల కలిగే అన ర్థాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ శకుంతల, ఎంఈఓ మనోహర్‌రెడ్డి, హెచ్ ఎం శ్రీనివాసరావు, ఎంపీడీఓ సావిత్రి, తహసీల్దార్ సుభద్ర, ప్రత్యేకాధికారులు పాల్గొన్నారు.

శిరివెళ్ల: మండలంలోని ప్రాథమిక, ప్రాథమికో న్నత, ఉన్నత పాఠశాలలో మెగా పేరెంట్స్– టీచర్ల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. శిరివెళ్ల, యర్రగుం ట్ల, గోవిందపల్లె, వీరారెడ్డిపల్లె, మహదేవపురం, రాజనగరం జెజీ ఉన్నత పాఠశాలలు, మోడల్ స్కూల్, కస్తూరిబా పాఠశాలలో తల్లిదండ్రులకు ఆటల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమ తులను అధికారులు అందచేశారు. కార్యక్రమాలలో తహసీల్దార్ పుష్పకుమారి, ఎంఈఓ శంకరప్రసాదు, ఎంపీడీఓ శివమల్లేశ్వరప్ప తదితరులు పాల్గొన్నారు.

రుద్రవరం: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో శనివారం ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదం డ్రులతో సమావేశం నిర్వహించారు. ఆయా పాఠశా లల్లో ప్రత్యేక స్వాగత ఏర్పాట్లు చేశారు. తల్లిదండ్రు లకు వివిధ రకాల ఆటలు, ముగ్గుల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. స్థానిక కేజీబీవీలో ఎంఈఓ నాగరాజు మొక్కలు నాటి నీరు పోశారు.


రుద్రవరం కేజీబీవీలో విద్యార్థినుల తల్లులకు ముగ్గుల పోటీలు


మాయలూరులో కుర్చీలాట ఆడుతున్న విద్యార్థుల తల్లులు

ఉయ్యాలవాడ : మండలంలోని 32 పాఠశాలల్లో తల్లి దండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాలు నిర్వహించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాల, మోడల్‌స్కూల్‌లో జరిగిన సమావేశాల్లో తహ సీల్దార్ శ్రీనివాసులు పాల్గొని మాట్లాడారు. ఆయా పాఠశాలల్లో విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్య క్రమాలు, తల్లిదండ్రులకు ఆటలపోటీలు, ముగ్గుల పోటీలు ఎంతో ఆకట్టుకున్నాయి. ఎంఈఓ వీరప్ర తాప్‌రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీనివాసులురెడ్డి, ప్రధానోపా ధ్యాయులు రామమోహన్‌రెడ్డి, నరసింహుడు, వెం కటేశ్వర్లు, మహమ్మద్‌షరీఫ్ పాల్గొన్నారు.

బైక్‌పై నుంచి పడి మహిళకు గాయాలు

దొర్నిపాడు: ద్విచక్రవాహనం పైనుంచి కింద పడి ఓ మహిళకు తీవ్రగాయాలైన ఘటన శని వారం దొర్నిపాడులో చోటుచేసుకుంది. కోవె లకుంట్లకు చెందిన లక్ష్మీనారాయణమ్మ కొడు కుతో కలిసి పని నిమిత్తం ఉయ్యాలవాడ మం డలం ఆర్.పాంపల్లె గ్రామానికి వెళ్లి బైక్‌పై సొంతూరుకు తిరుగుపయనమయ్యారు. దొర్నిపాడులోని పోలీస్ స్టేషన్ ఎదురుగా ప్రధాన రహదారిపై వేసిన స్పీడ్‌బ్రేకర్ వద్ద కుదుపునకు బైక్ వెనుక కూర్చున్న లక్ష్మీనారా యణమ్మ కిందపడి పడింది. దీంతో గాయాలు అయ్యాయి. వెంటనే స్థానిక వైద్య శాలలో ప్రాథమిక చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం కోవెలకుంట్లకు తీసుకెళ్లారు.

వైభవంగా షష్ఠి వేడుకలు


నాగలింగేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక అలంకరణలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి

నంద్యాల(వ్యవసాయం): సుబ్రహ్మణ్యేశ్వర షష్ఠి సందర్భంగా పట్టణంలోని పలు ఆలయాల్లో శని వారం అభిషేకం, ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఎన్‌కే రోడ్డులోని నాగలింగేశ్వర ఆలయంలో వేదపండితుడు విశ్వ నాథ్ శాస్త్రి ఆధ్వర్యంలో నాగలింగేశ్వరస్వామికి ఉదయాన్నే పంచామృతాభిషేకాలు, సుగంధ ద్రవ్యాలు, డ్రైఫ్రూట్స్‌తో అభిషేకాలు చేపట్టి స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి మహా మంగళ హారతులు ఇచ్చారు.

అనంతరం అన్నప్రసాద వితరణ చేపట్టారు. కోటావీధిలోని రమాసమేత సత్యనారాయణ స్వామి దేవస్థానంలో వేదపండితుడు లోకేష్ శర్మ ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా అభిషేకాలు నిర్వహిం చారు. అనంతరం మహిళలకు ఒడి బియ్యం కార్యక్రమాన్ని జరిపించారు. ఆలయ ఈఓ నాగ ప్రసాద్, దేవస్థానం చైర్మన్ యాడికి శ్రీదేవి, తతది తరులు పాల్గొన్నారు. తెలుగుపేటలో వెలసిన శ్రీమద్దిలేటి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో జంట నాగులకు అభిషేకాలు, సుగంధ ద్రవ్యా లతో అభిషేకం చేశారు.

సోలార్ రూఫ్‌టాప్‌తో విద్యుత్ బిల్లులు ఆదా


మాట్లాడుతున్న ట్రాన్స్‌కో ఏడీఏ రవికాంత్‌చౌదరి

ఉయ్యాలవాడ : ప్రధాన మంత్రి సూర్యఘర్ యోజన కింద గృహ విని యోగదారులు సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటు చేసు కుంటే విద్యుత్ బిల్లులు ఆదా చేసుకోవచ్చని ఆళ్ల గడ్డ ట్రాన్స్‌కో ఏడీఏ రవి కాంత్‌చౌదరి తెలిపారు. శనివారం అప్లిటింగ్ సోలార్ సిస్టమ్స్ కంపెనీ వారిచే ఉయ్యాలవాడలో గృహ వినియోగదారులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఏడీఏ మాట్లా డుతూ గృహ వినియోగదారులు తమ గృహాలపై సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటు చేసుకునేందుకు కేంద్ర ప్రభుత్వం రాయితీ కల్పిస్తుందన్నారు. ఒక కిలోవాట్ సామర్థ్యం కలిగిన సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటుకు వంద చదరపు అడుగుల స్థలం అవసరమన్నారు. దీని ద్వారా నెలకు 130 యూనిట్లు విద్యుత్ ఉత్పత్తి అవుతుందన్నారు. ఏర్పాటుకు రూ.60 వేలు ఖర్చు కాగా, కేంద్ర ప్రభుత్వం రూ. 30 వేలు రాయితీ అందిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో స్థానిక ట్రాన్స్ కో ఏఈ గురప్ప, కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.